# ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం టౌన్, నవంబర్ 20 : ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులతో కేటాయించిన విధులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్ సేవలు కోసం మార్కెటింగ్ అధికారిని నోడల్ అధికారిగా నియమించినట్లు చెప్పారు. జిల్లాలో 2,586 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఉండగా ఇతర జిల్లాల నుంచి మన జిల్లాలో ఓటుహక్కు వినియోగానికి 4,985 మంది ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. మన జిల్లా నుంచి 36 నియోజకవర్గాలకు పోస్టల్ బ్యాలెట్స్ పంపాల్సి ఉన్నందున పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు చెప్పారు. సూక్ష్మ పరిశీలకులకు ఎల్‌డీఎం, నివేదికలను డీఆర్‌వో, హోం ఓటింగ్ పర్యవేక్షనకు జడ్పీ సీఈవోలను ఇన్‌చార్జి అధికారులుగా నియమించినట్లు చెప్పారు. పోలింగ్‌కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వీల్‌చైర్లు, ర్యాంపులు, ఏర్పాటు పరిశీలన నివేదికలు, అందజేయాలని జడ్పీ సీఈవోకు సూచించారు. గత నెలలో పీవో, ఏపీవోలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలకు గైర్హాజరైన సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ తీసుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన 228 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ కేంద్రం లోపల, బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ, పోలింగ్ నిర్వహణ, ఓట్లు లెక్కింపు ప్రక్రియలో వినియోగించాల్సిన యాప్‌లపై అవగాహన కల్పించాలని ఈడీఎంను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్‌రాజు, డీసీవో వెంకటేశ్వర్లు, డీఆర్‌వో రవీంద్రనాథ్, జడ్పీ సీఈవో విద్యాలత పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎడవల్లి కృష్ణ

పాల్వంచ, నవంబర్ 20 : పట్టణంలోని నాగారంకాలనీకి చెందిన పలు కుటుంబాలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా పార్టీలో చేరిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. మూడోసారి కూడా రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోరుకుంటోందన్నారు. షాదీముబారక్, డబుల్ బెడ్రూం, కేసీఆర్ కిట్లు, రైతుబంధు, రైతు రుణమాఫీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో వనమాను గెలిపించుకొని కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. కాపా శ్రీనివాసరావు, చాంద్‌పాషా, వీరూనాయక్, సూర్యకిరణ్ పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో మోహన్‌రావు, రవి కుమార్, కృష్ణ, పవన్, ఉమేశ్, సురేశ్, భీముడు, వీరు ఉన్నారు.



వీరభద్రాపురంలో మదన్‌లాల్ సమక్షంలో చేరికలు

### జూలూరుపాడు మండలంలో..

జూలూరుపాడు, నవంబర్ 20 : మండల పరిధిలోని చీపురుగూడెం, వీరభద్రాపురం గ్రామాలకు చెందిన 60 కుటుంబాలు వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రెండు గ్రామాలకు చెందిన పలువురు ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చావా వెంకటరామారావు, దుద్దుకురి నాగేశ్వరరావు, కొడెం సీతాకుమారి, యల్లంకి సత్యనారాయణ(వైఎస్), నర్సింహారావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీని బంగాళాఖాతంలో కలపాలి

**ఆ పార్టీలకు అధికారమిస్తే రాష్ట్రం 20ఏండ్లు వెనక్కి**

**బీఆర్‌ఎస్ నాయకులు భాస్కర్‌రావు, రాజశేఖర్**




సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్‌రావు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 20 : దేశానికి స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, పదేళ్లకు పైగా అధికారంలో ఉన్న బీజేపీలు దేశాన్ని, రాష్ట్రానికి చేసిందేమీ లేదని, అవినీతి, బంధుప్రీతి, కుంభకోణాలు, మతకల్లోలలు, ఘర్షణలే తప్ప ప్రజలకు ఏమికావాలో ఆలోచించకుండా పాలన చేశాయని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మోరె భాస్కర్‌రావు, తొగరు రాజశేఖర్ ఆరోపించారు. సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అధికారం కోసం యావ తప్ప ప్రజలను, రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దామనే లక్ష్యం లేకుండా దండయాత్ర లాగా రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు పర్యటనలు చేస్తున్నారని, ఎన్నికలయ్యాక ఆ పార్టీలను ప్రజలు బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వాటికి అధికారమిస్తే తెలంగాణ రాష్ట్రం 20 ఏండ్లు వెనక్కు వెళ్లిపోతుందని, ఎంతో ముందుచూపుతో భవిష్యత్ తరాల కోసం సీఎం కేసీఆర్ కష్టపడుతుంటే పసలేని ఆరోపణలు చేస్తూ ప్రజలను ఆందోళనలకు గురిచేస్తున్నారని, విజ్ఞులైన ప్రజలు నమ్మవద్దని సూచించారు. ఆ జాతీయపార్టీలు పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో దళితబంధు, రైతుబంధు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆచరణ, అమలుకు సాధ్యంకానీ హామీలు ఇచ్చి అధికారంలోకి రావాలని కలలు కంటున్న ఆ పార్టీలకు భంగపాటు తప్పదన్నారు. కొత్తగూడెంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరావును గెలిపించాలని కోరారు. సమావేశంలో బండి రాజుగౌడ్, కలకోటి ఐలయ్య, మల్లెల ఉషారాణి, రెంటపల్లి మాధవీలత, మధు, యూసుఫ్, కోలా ఎల్లయ్య, దిడ్డి రామన్, సంగెపు రాంప్రసాద్ పాల్గొన్నారు.

# వనమా గెలుపు కోసం విస్తృత ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న ఎడవల్లి నవీన్‌బాబు

పాల్వంచ, నవంబర్ 20 : నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం బీఆర్‌ఎస్ ప్రముఖ నాయకుడు ఎడవల్లి నవీన్, భూక్యా చందూనాయక్ ఆధ్వర్యంలో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని వివిధ పార్టీలకు చెందిన బీఆర్‌ఎస్ అభిమానులను కలుసుకొని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పట్టణంలోని ప్రముఖ దేవాలయమైన అయ్యప్పస్వామి ఆలయంలో మాలధారణస్వాములను కలుసుకొని ప్రచారం చేశారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 7993700904, 9849610732, 9182915586.
NTW-315292

WANTED

★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616



PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, Kothagudem Branch Rep. by its Branch Manager it is stated that **Smt. Nadigalta Mary** W/o. Mohan Rao, Aged : 49Years, **Occ :** House wife, **R/o.** H.No.13-1-175, Ramnagar, Town Palvancha Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within 5 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

**PROPERTY TO BE MORTGAGED**

House site of an extent of 104.43 Sq. yards relating to H.No.13-1-176/1 situated at Ramnagar town with in the Palvancha Municipal limits Palvancha Town and Mandal, Bhadradri Kothagudem District bounded by : **EAST**: Municipal Road, **WEST:** House of Veraiah and Suresh **NORTH:** House of Vasireddy Jagadish, **SOUTH**: House of Bhadrakali.

**PALIVELA GANESH BABU**
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem
Dt: 20.11.2023



APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
APGVB రీజనల్ ఆఫీస్, భద్రాద్రి కొత్తగూడెం

**బంగారు ఆభరణముల వేలం ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ తెలుపబడిన మా శాఖల యందు ఖాతాదారులు బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి రుణములు పొందియున్నారు. అట్టి రుణం మొత్తం సకాలంలో చెల్లించవలసినదిగా నోటీసులు పంపియున్నాము. గడువులోగా రుణం చెల్లించని కారణంగా తనఖా పెట్టిన బంగారు ఆభరణములను "**ఎక్కడ ఎలాగ ఉన్నవి అలాగే**" అనే ప్రాతిపదికపై ఈ క్రింద తెలియజేసిన శాఖలలో **చింతూరు** బ్రాంచ్ వారివి **చింతూరు** బ్రాంచిలో, కూనవరం బ్రాంచి వారివి **కూనవరం** బ్రాంచి నందు, **ఏన్కూరు** బ్రాంచి వారివి **ఏన్కూరు** బ్రాంచి నందు, **నరసాపురం** బ్రాంచి **నరసాపురం శాఖ** నందు వేలం **ది.28.11.2023న సా॥4.00** గం॥లకు నిర్వహించబడును.

| క్ర సం. | బంగారం రుణ ఖాతా నెం. | రుణ గ్రహీత పేరు & చిరునామా | బంగారం గ్రాములలో | శాఖ పేరు |
|---|---|---|---|---|
| 1 | 73188328558 | **కొవ్వాసి కన్నయ్య**, తండ్రి : భీమయ్య, కల్లిగొండ గ్రా॥, చింతూరు మం॥, ఈస్ట్ గోదావరి జిల్లా. | 14.44 | చింతూరు |
| 2 | 73191708089 | **భూక్యా బాలు**, తండ్రి : భీమ్లా, అక్కినపురం తండా గ్రా॥, ఏన్కూరు మం॥, ఖమ్మం జిల్లా. | 19.65 | ఏన్కూరు |
| 3 | 73199936867 | **దుంపల జాకోబు**, తండ్రి : భూషణం, ఆరికాయలపాడు గ్రా॥, ఏన్కూరు మం॥, ఖమ్మం జిల్లా. | 27.48 | ఏన్కూరు |
| 4 | 73191939516 | **గంగాపూరి సుజాత**, తండ్రి : వీరస్వామి, కాచవరం గ్రా॥, కూనవరం మం॥, ఈస్ట్ గోదావరి జిల్లా | 18.18 | కూనవరం |
| 5 | 73194848751 | **వర్సా పాలమ్మ**, భర్త : భాస్కర్, వైట్ నాగారం, దుమ్ముగూడెం మం॥, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. | 31.1 | నరసాపురం |

**వేలం నియమ నిబంధనలు :** (1) వేలం APGVB పైన తెలిపిన క్లస్టర్ బ్రాంచీల యందు జరుపబడును. (2). వేలంలో పాల్గొనదలచినవారు రూ. 10,000/– సెక్యూరిటీ డిపాజిట్ చేయవలెను. (3). విజయవంతమైన పోటీదారుడు డబ్బు మొత్తం వెంటనే చెల్లించి అభరణములు తీసుకొనవలెను. (4). ఆభరణములు వేలం సమయంలో మాత్రమే తనిఖీ చేసుకోవలెను. (5). సరియైన విలువ రానిచో లేదా ఏ కారణము లేకుండా వేలం రద్దు చేయుటకు బ్రాంచి మేనేజర్‌కు అధికారం కలదు. మిగతా వివరాలకు ఆయా శాఖల బ్రాంచి మేనేజర్లను సంప్రదించగలరు.

తేది : 20.11.2023

సం/– రీజినల్ మేనేజర్,
APGVB, కొత్తగూడెం రీజియన్